


జూన్ 30 వరకు వీఐపీ బ్రేక్ దర్శనాలు రద్దు

2లో




RK అగ్ని న్యూస్

The Power Of Truth

9441533080 - 8309890844

మే : 26 ఆదివారం సంపుటి : 28 సంచిక : 129


# ఆరోగ్య శ్రీ సేవలు పునఃప్రారంభం



## - సిఎస్ తో ముగిసిన భేటీ

అగ్ని న్యూస్,అమరావతి: మూడో రోజు కూడా ఏపీలో ఆరోగ్యశ్రీ సేవలు బంద్ అయ్యాయి. పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ.. నెట్‌వర్క్ హాస్పిటల్స్ యాజమాన్యాలు స్ట్రైక్ కంటిన్యూ చేయడం తో మూడో రోజూ సేవలు నిలిచిపోయాయి. దీంతో నెట్‌వర్క్ హాస్పిటల్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ రమేష్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్‌రెడ్డిని కలిసి పెండింగ్ బిల్లులను వెంటనే విడదల చేయాలని కోరారు.హాస్పిటల్స్ నిర్వహణ ఖర్చులకు ఇబ్బందులు తలెత్తుతున్నాయని సీఎస్‌కు వివరించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ పెండింగ్ నిధుల విడుదలపై సీఎస్ హామీ ఇచ్చినట్లు తెలిపారు. అన్ని ఆస్పత్రుల యాజమాన్యాలతో భేటీ అయిన తర్వాత తమ నిర్ణయాన్ని తెలియజేస్తామన్నారు. మరోవైపు ఆరోగ్యశ్రీ సీఈవో కూడా కీలక ప్రకటన విడుదల చేశారు.ప్రజలకు ఇబ్బందులు కలగకూడదని నెట్‌వర్క్ హాస్పిటల్స్ యాజమాన్యాలను కోరామన్నారు.వారి దానికి సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. మొత్తంగా సీఎస్ జవహర్‌రెడ్డి హామీతో నెట్‌వర్క్ హాస్పిటల్స్ ప్రతినిధులు కాస్త కన్విన్స్ అయ్యినట్లు తెలుస్తోంది. ఆరోగ్యశ్రీ సేవల పునరుద్ధరణపై ఇవాళో, రేపో కీలక ప్రకటన చేసే అవకాశం ఉంది. ఇదిలా ఉంటే ఆరోగ్య శ్రీ సేవలు అమలు చేయడం కోసం ప్రభుత్వం బకాయిలు చెల్లించలేదని నెట్ వర్క్ హాస్పిటల్ అసోసియేషన్ బంద్ కు పిలుపునిచ్చింది. దీనిపై గతంలో ఈసీ స్పందించింది. ఆరోగ్య శ్రీ సేవలు నిలిపివేస్తే ఆయా ఆసుపత్రులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది.దీంతో ప్రస్తుతం సేవలు తీసుకుని చికిత్స పొందుతూ ఉన్న వారిని మినహాయించాయి ఆసుపత్రులు. కొత్తగా వచ్చే వారికి సేవలు అందుబాటులో ఉండవని తెలిపింది. దీంతో సీఎస్ నెట్ వర్క్ ఆసుపత్రుల అసోసియేషన్ ప్రెసిడెంట్ ను

2లో


# 19 రౌండ్లలో

## మార్కాపురం ఓట్ల లెక్కింపు పూర్తి




అగ్ని న్యూస్,మార్కాపురం: జూన్ 4వ తేదీ న ఎన్నికల లెక్కింపుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నారు. మార్కాపురం నియోజకవర్గ ఓట్లను ఒంగోలు లోని రైజ్ ఇంజనీరింగ్ కాలేజీలో లెక్కిస్తారు. 19 రౌండ్లలో మార్కాపురం ఓట్ల లెక్కింపు పూర్తి అవుతుంది అని అధికారులు తెలిపారు. ఒక్కో రౌండ్ లో 14 టేబుల్స్ ఏర్పాటు చేస్తారు. మొదటి రౌండ్ మార్కాపురం మండలం జమ్మనపల్లి నుంచి ప్రారంభం అవుతుంది. 19వ రౌండ్ పొదిలి మండలం ఏలూరు ఓట్లతో ముగుస్తుంది.

# ఏడు మంది పేకాట రాయుళ్లు అరెస్ట్



అగ్ని న్యూస్,కొమరోలు: మండలంలోని అల్లినగరం గ్రామంలో శనివారం పేకాట ఆడుతున్న ఏడుగురిని కొమరోలు ఎస్సై మధుసూదన్ రావు అదుపులోకి తీసుకున్నారు. అదుపులోకి తీసుకున్న వ్యక్తుల వద్ద నుండి 10,500 రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నామని ఎస్సై మధుసూదన్ రావు తెలిపారు. పేకాట ఆడుతున్న ఏడుగురిపై కేసు నమోదు చేశామని తెలిపారు. పేకాట ఆడటం చట్ట రీత్యా నేరమని అటువంటి వారిపై చర్యలు తీసుకుంటామని ఎస్సై మధుసూదన్ రావు హెచ్చరించారు.

# కొండలు పిండి చేస్తున్నారు..!

- కనుమరుగవుతున్న కొండలు
- కోట్ల రూపాయలు వెనకేసుకుంటున్న అక్రమార్కులు





అగ్ని న్యూస్, గిద్దలూరు: గిద్దలూరు మండలంలో క్రమంగా కొండలు కనుమరుగయ్యే పరిస్థితి ఏర్పడిందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.అక్రమార్కులు మండలంలోని పలు ప్రాంతాలలో యథేచ్ఛగా కొండలు తవ్వి

2లో

## జూన్ 30 వరకు వీఐపీ బ్రేక్ దర్శనాలు రద్దు

మొదటి పేజి తరువాయి

అగ్ని న్యూస్,తిరుమల: తిరుమలలో జూన్ 30 వరకు శుక్ర, శని, ఆదివారాల్లో వీఐపీ బ్రేక్ దర్శనాలు రద్దు చేసినట్లు టీటీడీ అధికారులు పేర్కొన్నారు. సామాన్య భక్తులకు త్వరితగతిన శ్రీవారి దర్శనం కల్పించేందుకు వీలుగా బ్రేక్ దర్శనం రద్దు చేసినట్లు టీటీడీ తెలిపింది. వీఐపీ బ్రేక్ దర్శనానికి సిఫార్సు లేఖలు స్వీకరించబోమని, భక్తులు గమనించి సహకరించాలని కోరారు.శనివారం 3 కిలోమీటర్ల మేర భక్తులు క్యూలో ఉన్నారు. శ్రీవారి దర్శనానికి 30 గంటలకుపైగా సమయం పట్టింది.

## ఆరోగ్య శ్రీ సేవలు పునఃప్రారంభం

మొదటి పేజి తరువాయి

శనివారం భేటీ అయి సుదీర్ఘంగా చర్చించారు. దీనిపై వెలువడే నిర్ణయం కోసం చాలా మంది చికిత్స తీసుకునే వారిలో ఉత్కంఠ నెలకొంది. అలాగే కొత్తగా సేవలను వినియోగించుకునే వారు కూడా ఒక స్పష్టమైన సమాచారం కోసం ఎదురు చేస్తున్నారు.

## కొండలు పిండి చేస్తున్నారు..!

మొదటి పేజి తరువాయి

మట్టిని అమ్ముకుని యథేచ్ఛగా కోట్ల రూపాయలు గడిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే పలు ప్రాతాలలోని కొండలు ప్రస్తుతం సగానికి పైగా కనుమరుగు అవుతున్నాయని స్థానికులు తమ వాదనను వినిపిస్తున్నారు.ప్రతిరోజూ వందల ట్రాక్టర్ల మట్టి ఇక్కడి నుంచి తరలిస్తున్నట్లు స్థానికులు చెబుతున్నారు. ట్రాక్టర్ మట్టి 1000 నుండి 1500 రూపాయల వరకు విక్రయిస్తున్నారు.10సంవత్సరాల నుండి గిద్దలూరును ఏకఛత్రాధిపత్యం ఏలుతూ కోట్ల రూపాయలు గడుస్తున్నా అక్రమార్కుని గురించి జనం గుసగుసలాడుకుంటున్నారు.అక్రమార్కుల వలన ఇప్పటికే పలు ప్రాంతాలలో తమ పంట పొలాలు, రోడ్లు నాశనమవుతున్నాయని మండల వాసులు వాపోతున్నారు.అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకోవడంలేదని ఇప్పటికైనా సంబంధిత అధికారులు అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

## యువకుని పై ఎలుగుబంటి దాడి

అగ్ని న్యూస్, దోర్నాల: జిల్లాలోని నల్లమల అటవీ ప్రాంతంలో యువకుడిపై ఎలుగుబంటి దాడి చేసిన సంఘటన శనివారం చోటు చేసుకుంది.దోర్నాల – శ్రీశైలం అటవీ ప్రాంతం పరిధిలోని ఇష్టకామేశ్వరీ ఆలయ సమీపంలో ఘటన జరిగింది.యర్రగొండపాలెంకు చెందిన బయ్యన్న అనే యువకుడిపై ఎలుగుబంటి దాడి చేయడం వల్ల తీవ్ర గాయాలు అయ్యాయి. క్షతగాత్రుడికి సుండిపెంట ప్రభుత్వ వైద్య శాలలో ప్రాధమిక చికిత్స చేసిన అనంతరం మెరుగైన వైద్యం కోసం పెద్ద వైద్యశాలకు తరలించారు.




ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :

## సీఐ సోమయ్య ఆధ్వర్యంలో అర్బన్ కాలనీలో కార్డెన్ సర్చ్



అగ్ని న్యూస్,గిద్దలూరు: పట్టణంలోని అర్బన్ కాలనీలో శనివారం గిద్దలూరు అర్బన్ సీఐ సోమయ్య ఆధ్వర్యంలో కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఈ కార్డాన్ సెర్చ్ లో సరైన ధ్రువపత్రాలు లేని ఐదు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నామని సీఐ సోమయ్య వెల్లడించారు. 2024 అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపు సందర్భంగా ఎక్కడ ఎటువంటి అల్లర్లకు గొడవలకు తావు లేకుండా ముందస్తు జాగ్రత్తగా కార్డెన్ సర్చ్ నిర్వహిస్తున్నామని సీఐ సోమయ్య తెలిపారు. ఈ కార్డాన్ సెర్చ్ లో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



## సబ్ జైలు సందర్శించిన జూనియర్ సివిల్ జడ్జి

అగ్ని న్యూస్, గిద్దలూరు: పట్టణంలోని సబ్ జైల్ ను అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి బి.మేరీ సారా ధానమ్మ ఆకస్మికంగా తనిఖీ చేశారు.క్షణికవేశంలో చేసే తప్పులకు మీరు జైలు శిక్షను అనుభవించడమే కాక సమాజంలో మీరు సరిగా ఇమడలేరని, మీ కుంటుంబ సభ్యులు కూడా ఇబ్బందులు పడతారని తెలిపారు. సమాజంలోనికి వెళ్లిన తర్వాత జాగ్రత్తగా ఉండాలని,ఇక మీదట తప్పులు చేయవద్దని కోరారు.ఖైదీలకు అందుతున్న ఆహార పదార్థాల గురించి, వైద్య సదుపాయాల గురించి జైలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆహార పదార్థాలను,స్టోర్ రూమ్ ను,పరిసరాలను పరిశీలించారు. న్యాయవాదిని నియమించుకోలేని ఖైదీలకు మండల న్యాయ సేవాధికార సంస్థ తరుపున ఉచితంగా న్యాయవాదిని ఏర్పాటు చేస్తామని తెలిపారు.అంతర్జాతీయ తప్పిపోయిన పిల్లల దినోత్సవం సందర్భంగా జడ్జి జైలు అధికారులకు మీకు ఎక్కడైనా తప్పిపోయిన అనాథ పిల్లలు కనిపిస్తే మా మండల న్యాయ సేవాధికార సంస్థకు తెలియజేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జైలు సూపరింటెండెంట్ లింగారెడ్డి, న్యాయవాది ఎం.పిచ్చయ్య యాదవ్, పారా లీగల్ వాలంటీర్ అద్దంకి. మధుసూధనరావు పాల్గొన్నారు.

## రైతులకు పచ్చిరొట్ట విత్తనాలు పంపిణీ



అగ్ని న్యూస్,కొమరోలు:మండలం లోని కొమరోలు 3 రైతు భరోసా కేంద్రం పరిధిలోని రైతులకు మండల వ్యవసాయాధికారి కె. రాజశ్రీ ఆధ్వర్యంలో పచ్చిరొట్ట విత్తనాలు (జనుములు, పిల్లిపెసరాలు) శనివారం పంపిణీ చేశారు.పచ్చిరొట్ట విత్తనాల వలన కలుగు ఉపయోగాలు రైతులకు తెలియజేసి, ఎకరాకు 10 కిలోలు చొప్పున వేసుకొని, పూత దశకువచ్చినప్పుడు పొలంలో కలియ దున్నుకోవడం వలన భూమి సాంద్రత పెంచుకోవచ్చని రైతులకు సూచించారు.అనంతరం రబీ 2023-24 పంట నష్ట పరిహార జాబితాను తయారు చేసి సామాజిక తనిఖీ కొరకు రైతు భరోసా కేంద్రంలో ప్రదర్శించారు.ఏమైనా అభ్యంతరాలు ఉన్నయెడల 2-3 రోజుల్లో తెలియజేయాలని తెలిపారు.ఈ కార్యక్రమం లో గ్రామ వ్యవసాయ సహాయకురాలు పి. శివరాములు, రైతులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ పై చర్యలు తీసుకోవాలి

### - ఎంపీడీవో కార్యాలయం ఎదుట ఉపాధి కూలీల ఆందోళన



అగ్ని న్యూస్,గిద్దలూరు: ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ అసభ్యకరంగా మాట్లాడుతూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని అతనిపై చర్యలు తీసుకోవాలని గిద్దలూరు మండలం నరవ పంచాయతీ పరిధిలోని ఉపాధి హామీ కూలీలు ఆందోళన చేపట్టారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయ ఎదుట శనివారం ఉపాధి హామీ కూలీలు నిరసనను తెలియజేస్తూ గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ పై ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ కూలీలు మాట్లాడుతూ ఫీల్డ్ అసిస్టెంట్ ఉపాధి హామీ కూలీలను ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని, గ్రామంలో లేని వారికి పనికిరాని వారికి కూడా మస్టర్లు వేస్తూ అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న ఫీల్డ్ అసిస్టెంట్ ను తొలగించాలని ఉపాధి కూలీలు డిమాండ్ చేశారు. ఈ మేరకు స్థానిక ఉపాధి హామీ అధికారులతో పాటు ఉపాధి హామీ ప్రాజెక్టు డైరెక్టర్ కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

## కమనీయంగా చెన్నకేశవ స్వామి శాంతి కళ్యాణం





అగ్ని న్యూస్,మార్కాపురం: పట్టణ ప్రజల ఇలవేల్పు శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి శాంతి కళ్యాణం శనివారం కమనీయంగా జరిగింది. స్వామి అమ్మవార్లను ఆలయ ప్రధాన అర్చకులు శ్రీపతి అప్పనాచార్యులు సర్వాంగ సుందరంగా అలంకరించారు. ఉభయదాతలుగా దర్శి కోటేశ్వరరావు పద్మ, వెంకటేశ్వర్లు రత్నకుమారి, అయిత వెంకటేశ్వర్లు పద్మావతి, గుంటక శ్రీనివాసరెడ్డి నాగలక్ష్మి,గుండ్ల వెంకటేశ్వర్లు వెంకటలక్ష్మి, ఆలంపల్లి వెంకట సుమంత్ లక్ష్మీ దుర్గ, మోదాల చంద్రశేఖర్ శ్రీ దేవి దంపతులు పాల్గొన్నారు. శాంతి కల్యాణం ఏర్పాట్లను ఈ.వో గొలమారి శ్రీనివాసరెడ్డి పర్యవేక్షించారు.

## ఓట్ల లెక్కింపు కోసం జిల్లాలకు ప్రత్యేక పోలీసులు



### - ఏపీ డీజీపీ కీలక ఆదేశాలు

అగ్ని న్యూస్,అమరావతి: ఏపీ సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్కు, ప్రస్తుత హింసాత్మక సంఘటనలకు నేపథ్యంలో జిల్లాలకు ప్రత్యేక పోలీస్ అధికారులు రానున్నారు. పలు జిల్లాల్లో పోలింగ్ రోజు, అనంతరం జరిగిన హింసాత్మక సంఘటనల నేపథ్యంలో ఉ న్నతాధికారులను నియమించారు. ఈ మేరకు ఏపీ డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా శనివారం కీలక ఆదేశాలు జారీ చేశారు. అడిషనల్ ఎస్పీ, డీఎస్పీ స్థాయి అధికారులను నియమిస్తూ డీజీపీ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రతి జిల్లాకు ప్రత్యేక పోలీస్ అధికారులను నియమిస్తూ డీజీపీ ఉత్తర్వులు విడుదల చేశారు. మొత్తం 56 మంది పోలీస్ అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమించారు. ఆదివారం సాయంత్రంలోగా ఆయా జిల్లాల ఉన్నతాధికారులకు రిపోర్ట్ చేయలని ప్రత్యేక పోలీస్ అధికారులకు డీజీపీ సూచించారు. సున్నితమైన ప్రాంతాల్లో శాంతిభద్రతల బాధ్య తలను ప్రత్యేక అధికారులకు అప్ప ' గించాలని ఏపీ డీజీపీ ఆదేశించారు. పల్నాడుకు అత్యధికంగా 8 మంది పోలీస్ అధికారులను కేటాయించారు. పల్నాడుకు కేటాయించిన అధికారుల్లో ఆరుగురు అడిషనల్ ఎస్పీలు,ఇద్దరు డీఎస్పీలు ఉన్నారు. కాగా ఏపీ ఎన్నికలకు జరిగిన పోలింగ్, ఆ తర్వాత రాష్ట్రంలోని పల్నాడు, నర్సారావుపేట, తాడిపత్రి, తిరుపతిలో జరిగిన హింసాత్మక ఘటనల నేపథ్యంలో కౌటింగ్ ను ఎన్నికల కమిషన్ సీరియస్గా తీసుకుంది. ఇందులో భాగంగానే భారీగా పోలీసు అధికారులను నియమించినట్లు తెలుస్తోంది.

## ఉచిత వేసవి శిక్షణ శిబిరానికి విశేష స్పందన



అగ్ని న్యూస్,పెద్దారవీడు: శాఖా గ్రంధాలయం పెద్దారవీడు నందు శనివారం ఉచిత వేసవి శిక్షణ శిబిరంలో భాగంగా గ్రంధా పాలకుడు వై వెంకటేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు కథలు చెప్పించడం, పుస్తక పఠనం, పద్యాలూ పాటించడం మొదలగు కార్యక్రమాలు నిర్వహించబడినవి. ఈ కార్యక్రమంలో పెద్దారవీడు మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాసులు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు పుస్తకముతో స్నేహం చేయవలెనని స్నేహితుల కంటే కూడా పుస్తకం మంచి నేస్తం అని అన్నారు. గ్రంథాలయాన్ని ఉపయోగించుకోవాలని విజ్ఞానాన్ని పెంచుకోవాలని పుస్తక పఠనం నేర్చుకోవాలని ధైర్యంగా కథలు చదవడం ఇతరులకు చెప్పడం అలవాటు చేసుకోవాలని విద్యార్థినీ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో 25 మంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy



# రైతు చేతిలో విలువైన వజ్రం

అగ్ని న్యూస్,కర్నూలు: జిల్లాలో వజ్రాల వేటలో రైతు సక్సెస్ అయ్యారు.. పొలం పనులు చేస్తున్న సమయంలో ఆయనకు ఓ వజ్రం దొరికింది. వెంటనే వ్యాపారులు వేలంపాట నిర్వహించగా.. భారీ ధరకు ఓ వ్యాపారి దక్కించుకున్నారు. డబ్బులు, బంగారాన్ని ఆ రైతుకు చెల్లించి వజ్రాన్ని వ్యాపారి దక్కించుకున్నారు. కర్నూలు జిల్లా ఒక్కటే మాత్రమే కాదు అటు అనంతపురం జిల్లాలోని పొలాలు, స్థలాల్లో కూడా ఈ వజ్రాల వేట కొనసాగుతోంది.కర్నూలు జిల్లాలో వజ్రాల వేట కొనసాగుతోంది. గత వారం రోజులుగా జనాలు పొలాల్లో వజ్రాల కోసం గాలిస్తున్నారు.. ఈ క్రమంలో ఓ రైతును అదృష్టం వరించింది. పొలంలో పనులు చేస్తుండగా ఓ వజ్రం దొరికింది.. జీవితమే మారిపోయింది. కర్నూలు జిల్లా మద్దెకర మండలం హంప గ్రామంలో ఓ రైతు పొలం పనులు చేసుకుంటున్నాడు. అతడికి పొలంలో ఓ వజ్రం దొరకగా.. పెరవలికి చెందిన వ్యాపారి వేలం పాటలో రూ.5 లక్షలు, రెండు గ్రాముల బంగారం రైతుకు ఇచ్చి ఆ వజ్రాన్ని దక్కించుకున్నాడు. అయితే బయట మార్కెట్‌లో ఆ వజ్రం విలువ ఇంకా ఎక్కువగానే ఉంటుందని అంచనా వేస్తున్నారు.



# మురికి కూపంగా ఆ ప్రదేశం

## - పట్టించుకోని పురపాలకులు

అగ్ని న్యూస్,మార్కాపురం:పట్టణంలోని ఆ ప్రదేశం అత్యంత ఖరీదైన వ్యక్తులు ఉండే సమూహానికి చెందినది.మరిముఖ్యంగా పురపాలక శాఖ కార్యాలయానికి కూతవేటు దూరంలో ఉంటుంది. రెండు ప్రధాన వీధుల నడుమ ఉండే ఈ కాళీ ప్రదేశం చెత్తా చెదారం, మురుకుతో దుర్గంధ సామ్రాజ్యాన్ని తలపిస్తుంది. దోమల దండయాత్ర, పందుల విహారయాత్ర ఈకాళీ ప్రదేశంలోనే ఎంచక్కా చూడొచ్చు.ఇంత అద్భుతమైన ప్రదేశం ఎక్కడ అనుకుంటున్నారా? పట్టణంలోని నెహ్రూ బజారు, గాంధీ బజార్ ..ఈ రెండు బజారుల నడుమ ఖాళీ ప్రదేశం ఉంటుంది.నెహ్రూబజార్ గృహాల వెనుక వైపు, గాంధీ బజార్ గృహాల వెనుకవైపు ఈ కాళీ ప్రదేశం ఉండడంతో మురుగునీరు, చిల్లకంప పెరిగిపోయి రోగాలకు కేరాఫ్ అడ్రస్ గా మారింది. పారిశుద్ధ్యం సరిగా లేకపోవడంతో రోగాలకు నిలయంగా మారింది.పందులే కాదు పాములు కూడా ఇక్కడ హల్చల్ చేస్తున్నాయి. పురపాలకులు ఇప్పటికైనా దృష్టి సారించి ఈ రెండు ప్రధాన వీధుల వెనుక ఉండే ఖాళీ ప్రదేశాన్ని శుభ్రంగా ఉంచి, స్థానికులను కాస్త సంతోషంగా ఉండేందుకు చర్యలు తీసుకోవాలి అని ప్రజలు కోరుకుంటున్నారు.




ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో : అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

V GROW
DEVELOPERS

సిరి క్షేత్రం



తక్కువ పెట్టుబడి.. ఎక్కువ భూమి..
అత్యధిక ఆదాయం...

60 ఎకరాల విస్తీర్ణంలో

గజం కేవలం
746/-
రూపాయిలు మాత్రమే

మార్కాపురం మునిసిపాలిటి కి మరియు తర్లుపాడు మండల కేంద్రానికి చేరువలో ఉన్న ఏకైక ఎర్ర చందనం ఫార్మ్ ల్యాండ్ వెంచర్


మరింత సమాచారం కొరకు సంప్రదించండి
+91 9111 822 822

30 అడుగుల రోడ్లతో, మెరుగైన సదుపాయాలతో, రెండు వైపులా హైవేని కనెక్ట్ చేసే ఆర్ & బి రోడ్లను కలిగిన ఏకైక ఎర్ర చందనం ఫార్మ్ ల్యాండ్ వెంచర్.


కంపెని డైరెక్టర్స్: మేడం సత్యనారాయణ, దొంతిరెడ్డి వెంకటరెడ్డి, జవ్వాజి సాయికృష్ణ


08596 - 223005
8790373006

బాలాజి ఇన్ లాడ్జి
A.C. Dining Hall
మార్కాపురం, ప్రకాశంజిల్లా







ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)